సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
శనివారం 11 ఏప్రిల్ 2026

## కాషాయ నేత శేఖర్ కు... "లక్కీ" విషెస్.

**బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు శుభాకాంక్షలు...**

**బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.**

కోరట్ల ఏప్రిల్ 10 సిమ వార్త.



భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్ అమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజనమ్మ, సొసైటీ డైరెక్టర్ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శులు భజంత్రీ శంకర, కాటేపల్లి అశ్వర్థ, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీష్, కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగరాజు యాదవ్, వడల చంద్రారెడ్డి, జెకె జగన్ మోహన్, కాటేపల్లి నరేష్, లక్ష్మీనరసు, గుంటిపల్లి చంద్ర, కొత్తిమీర వెంకటేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, షబ్బీర్, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర 2047 సాధనే ధ్యేయంగా పనిచేద్దాం

**జల జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజవర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించండి.**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో టార్బోటలిన్ ఇంజెక్షన్ అందుబాటులో ఉంచండి.**

**నియోజవర్గం లో మోడల్ ప్రాజెక్ట్ కింద సోలార్ సూర్య ఘర్ వేగవంతం చేయండి.**

**కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భేష్**

**కలెక్టరేట్ లో...జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి ఏప్రిల్ 10 సీమ వార్త.

స్వర్ణాంధ్ర 2047 సాధన ధ్యేయంగా అధికారులంతా కలసి కట్టుగా పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. నియోజవర్గం లో జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాల్లో ఇంటింటికి త్రాగునీరు అందించాలని కోరారు . అదే విధంగా ప్రసవ సమయంలో తల్లి ,బిడ్డ సంరక్షణ కోసం టార్బోటలిన్ ఇంజెక్షన్ ప్రతి నియోజకర్గస్థాయిలోనీ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా నియోజవర్గంలో చిన్న వయసులో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని సూచించారు అంతేకాకుండా చిన్న వయసులోనే వివాహాలు జరిగి ప్రసవాలు ఎక్కువగా నమోదు కావడం వల్ల వారికి జన్మించే పిల్లలు జన్మిలోపముతో ఎక్కువగా - మిగతా3లో

## జగన్ నువ్వు చెత్త పుత్రుడై... పవన్‌ను దత్తపుత్రుడు అంటున్నావ్?



జగన్ మీరు జనంలోకి వెళ్ళండి తెలుస్తుంది.

పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకోండి

డ్రామాలు ఆడుతూ ప్రభుత్వానికి సినిమాలు చూపిస్తామంటారా .

జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి

# రంగుల ఫుడ్ తింటే... రోగాలు మన వెంటే..!!

**మొబైల్, టీవీ స్క్రీన్ ల వల్ల... పిల్లలకు కంటి చూపు సమస్యలు.**

**కిషోర్ బాలికల అవగాహనకై విద్యార్థులకు నాటికలు ప్రదర్శన.**

**గోరంట్ల, వానవోలు గ్రామాల్లో... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పోషన్ పట్వాడా కార్యక్రమాలు..**

**హాజరైన సిడిపిఓ శాంతిలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.**





గోరంట్ల ఏప్రిల్ 10 సీమ వార్త.

గోరంట్ల మండలం లోని వానవోలు మరియు గోరంట్ల పట్టణం లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వానవోలు లో జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సోమందేపల్లి సిడిపిఓ డాక్టరు శాంత లక్ష్మి, గోరంట్ల మండల తెలుగుదేశం కన్వీనర్ బాలకృష్ణ, జనసేన మండల కన్వీనర్ - మిగతా3లో



# వెంకన్న సన్నిధిలో... జనం కోసం సునీత మొక్కులు!

**....తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత**

**....నియోజకవర్గ నాయకులతో కలసి స్వామి వారి దర్శనం**

**....తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలసి భోజనం**

**....శ్రీకాళహస్తీశ్వరున్ని కూడా దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత**

**....రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్న సునీత**

అనంతపురం డెస్క్ ఏప్రిల్ 10 సీమ వార్త.

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి ఆమె తిరుమలకు వెళ్లారు. ఉదయం బ్రేక్ దర్శనంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేయగా, రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వాదం అందజేశారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలసి భోజనం చేశారు. భక్తులతో మాట్లాడి తిరుమలలో సౌకర్యాలు, దర్శనం, భోజనం ఎలా ఉన్నాయన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత తిరుమలలోని అతిథి గృహంలో కొవ్వూరు మాజీ శాసనసభ్యులు, ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తో - మిగతా3లో



# వృద్ధాశ్రమంలో సేవా స్పూర్తి చాటిన పిచ్చల కుటుంబం.

- ఉచిత మెడికల్ క్యాంప్,మందుల పంపిణీ --

వృద్ధులకు అన్నదానం.

- డాక్టర్ పిచ్చల ప్రవీణ్ కుమార్.

అమడగూరు,ఏప్రిల్,10:-సీమవార్త

అమడగూరు మండల పరిధిలోని గాజులపల్లి వృద్ధాశ్రమంలో శుక్రవారం పిచ్చల కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కదిరి కుమ్మరవాండ్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పిచ్చల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.వృద్ధులకు ఉన్న గ్యాస్ సమస్యలు,మోకాళ్ల నొప్పులు,ఒళ్లునొప్పులు వంటి సమస్యలను గుర్తించి,వాటికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.వైద్య సేవలతో పాటు వృద్ధులకు ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి



వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పిచ్చల కుటుంబ సభ్యులు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి వృద్ధులకు చేయూతనివ్వడం స్థానికుల ప్రశంసలు అందుకుంది.అనంతరం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి వృద్ధులకు వైద్య సేవలు,మందులు,అన్నదానం అందించినందుకు డాక్టర్ పిచ్చల ప్రవీణ్ కుమార్ వారి



కుటుంబ సభ్యులకు వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పిచ్చల కుటుంబ సభ్యుల సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ కృష్ణప్ప, అడ్వకేట్ శశికాంత్, రామచంద్ర, పిచ్చలి రాజు, రామమోహన్, పాత్రికేయులు రామకృష్ణ, మహేష్, సోమశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ :ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్ ఏప్రిల్ 10 సీమా వార్త

గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గారు మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గారు గుంతకల్లు పట్టణం మున్సిపల్ కార్యాలయం నందు 33వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 62మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గంలో ఇప్పుడు వరకు 33 విడతల్లో దాదాపుగా ఐదు కోట్ల రూపాయలు 743 మంది లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఈరోజు 33వ విడతలో 59 లక్షల 46 వేల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని తద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలిచిన నారా చంద్రబాబునాయుడు గారికి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని చెప్పి ఎమ్మెల్యే



గుమ్మనూరు జయరాం గారు తెలియజేశారు, తమ ఆర్థిక పరిస్థితి బాలేక హాస్పిటల్ నందు అప్పులు చేసి తనకు అర్జీ పెట్టుకున్నవారికి అండగా నిలిచి సీఎం చంద్రబాబు నాయుడు గారికి అర్జీ పంపితే ఆయన కొండంత అండగా నిలిచి వారికి సహాయం అందించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్, రాష్ట్ర కార్యదర్శి,గుంతకల్ మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్,



డాక్టర్ బి ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, మున్సిపల్ కమిషనర్ మహాలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ తలారి మస్తానప్ప, పెంచలపాడు వెంకటేష్, తదితర సీనియర్ నాయకులు, మరియు గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు 62 మంది లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# మేనేజ్ మెంట్ ఫెస్ట్ లో శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కళాశాల కరస్పాండెంట్ కే.సీ. హరికుమార్

గుంతకల్ ఏప్రిల్ 10 సీమా వార్త

గుంతకల్ నియోజకవర్గం బళ్లారిలో జరిగిన మేనేజ్ మెంట్ ఫెస్ట్ లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కే.సీ హరికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు తెలిపారు. అల్లం కరిబసప్ప ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్, బళ్లారి లో ఈనెల 8వ తేదీన పాంచ జన్య 2026" పేరుతో మేనేజ్ మెంట్ మీట్ ను నిర్వహించారు. ఇందులో కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి 35 కళాశాల నుంచి మేనేజ్ మెంట్ విభాగానికి చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారున్నారు. బెస్ట్ మేనేజర్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్ మెంట్ , ఐస్ బ్రేకింగ్, డాన్స్, టీం బిల్డింగ్ తదితర విభాగాలలో తమ



కళాశాల విద్యార్థులు సత్తా చాటారన్నారు. బెస్ట్ మేనేజర్ విభాగంలో ద్వితీయ సంవత్సర బీ.బీ.ఏ. విద్యార్థిని కమలి ప్రథమ బహుమతి దక్కించుకున్నారన్నారు. ద్వితీయ సంవత్సరం బీ.బీ.ఏ విద్యార్థులు ఐస్ బ్రేకింగ్ విభాగంలో హేమంత్ టీం, హెచ్. ఆర్ విభాగంలో మౌనిక, షాను, నృత్య విభాగంలో జయ సూర్య, కావ్య ద్వితీయ స్థానాన్ని పొందినట్లు వారు తెలిపారు. శుక్రవారం కళాశాలలో మేనేజ్ మెంట్ ఫెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కే.సీహరి కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలనీ కోరారు. ఈ మేనేజ్ మెంట్ ఫెస్ట్ లో రాణించిన విద్యార్థులును, మేనేజ్ మెంట్ విభాగం అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, క్రీడా రంగాలలో రాణిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకొస్తున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు కొనియాడారు.ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని కళాశాల ప్రతిష్టను ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్ మెంట్ విభాగం అధ్యాపకులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ సుభాషిణి,డాక్టర్ శ్రావణి, మై మూన్, బసెట్టి క్రిష్ణయ్య పాల్గొన్నారు.

# సాగునీటి భద్రతపై అవగాహన కార్యక్రమం...

- స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ......

నంబులపూలకుంట: ఏప్రిల్ 10 (సీమవార్త)

:నంబులపూలకుంట మండలంలోని మరికొమ్మ దిన్నె గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వర రెడ్డి నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం సంబంధించి గ్రామసభలునిర్వహించారు.గ్రామం లోని సాగు నీటి సంఘాల సభ్యులు మరియు అధికారులు కలసి ఈ క్రింద పనులు గుర్తించారు. వంకమద్ది చెరువు నుండి వచ్చే పెద్ద కాల్వ చెక్ డ్యామ్ పునరుద్ధరణ , పూడిక తీత మరియు జంగిల్ క్లీనింగ్ గొగ్గటీయ్య కాలువ చెక్ డ్యామ్ పునరుద్ధరణ,పూడిక తీత, మరియు జంగిల్ క్లీనింగ్ పత్తి కాలువ చెక్ డ్యామ్ పునరుద్ధరణ, పూడిక తీత మరియు జంగిల్ క్లీనింగ్ బండ్లు వెళ్ళుటకు కాలువ పైన బ్రిడ్జి లు కావాలి. స్పెషల్ ఆఫీసర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల కొరకు చేపట్టవలసిన 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేయాలని గ్రామసభలలో పనులను గుర్తించి తీర్మానించడం అయింది. భూగర్భ జలాలు పెంపొందించాలంటే ముఖ్యంగా అన్ని కుంటలు, చెరువుల పునరుద్ధరణలో భాగంగా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా కాంటూర్ కందకాలు త్రవ్వించడం, ఫామ్ పాండ్స్ నిర్మాణం, చెక్ డ్యామ్స్ నిర్మాణం, అలాగే కాలువలలో పూడిక తీయడం, సప్లై అండ్ ఫీడర్ ఛానల్స్ ను పునరుద్ధరించడం, కట్ట బలోపేతం, కంప చెట్లు తొలగింపు వంటి పనులను ఈ 100 రోజుల కార్యచరణలో పునర్నిర్మించుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు ఎకరా(40 కుంటలు )పొలంలో 2 సెంట్లు నీరు ప్రవహించే పల్లానికి



ఫామ్ పాండ్ నిర్మాణం చేపట్టాలని, పొలం చుట్టూ గట్లు నిర్మాణం చేసుకోవాలని, పొలాల్లో జనుము, జీలుగా,పిల్లి పెసర వంటి విత్తనాలు చల్లాలని, నేల కోతకు గురి కాకుండా గ్రీన్ కవర్ గా ఉపయోగపడుతుందని అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు వారి పొలాలలో బోర్ వెల్స్ చుట్టూ రీఛార్జ్ పిట్ ఏర్పాటు చేయాలని, దీని వల్ల భూమిలో తేమ శాతం పెరిగి, మరియు భూగర్భ జలాలను పెంపొందించవచ్చు అని తెలియజేశారు. ఈ యొక్క జలధార - జలహారతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, భూగర్భ జలాలు ప్రస్తుతం 20 మీటర్ల లోతులో ఉన్న దశ నుండి ఈ కార్యక్రమం ద్వారా నీటి మట్టాన్ని 3 నుండి 6 మీటర్లకు పెంచాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తో పాటు ఇ్రాూ శ్రీధర్ రెడ్డి, ఏ.ఈ .పాండురంగ,పంచాయతీ కార్యదర్శి.రెడ్డి భాస్కర్ , ఉపాధిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లు,గ్రామ సర్వేయర్లు ,గ్రామ రెవెన్యూ అధికారీ,గ్రామ రైతులు మరియు సాగునీటి సంఘాల సభ్యులు సుబ్బారాయుడు పాల్గొన్నారు

## గర్భంలోని బిడ్డ ఆరోగ్యానికి... జింక్ ఫుడ్ మానండి.

.... బూదిలిలో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో గర్భవతుల పౌష్టికాహారం పై అవగాహన.

.... హాజరైన సిడిపిఓ శాంత లక్ష్మి.

గోరంట్ల ఏప్రిల్ 10 సీమ వార్త.

గోరంట్ల మండలం బుదిలి సెక్టార్ బుదిలీ సచివాలయం నందు సూపెర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, సీడీపీఓ మేడమ్ మాట్లాడుతూ బిడ్డ గర్భస్థ శిశువు




వుండే అన్ని విన గలదు అని 80%మెదడు కూడా మొదటి 1000 రోజుల లోపు అభివృద్ధి చెందుతుందని, అందుకే గర్భవతి గా వున్నప్పటికీ నుంచే మంచి పౌష్టికాహారం తీసుకోవాలి అని, పిల్లల కు జశీక్ ఫుడ్ లను ఆయిల్ ఫుడ్ లను అస్సలు పెట్టకూడదు అని అవి తినడం వలన వచ్చే ఆరోగ్య సమస్యల గురించి తెలియచేయటం జరిగింది.అలాగే స్క్రీన్ లకు దూరంగా వుంచాలీ అని,,ఫోన్, టివి, లకు దూరంగా వుంచాలని ,అదే సమయాన్ని అవ్వ తాత లతో గడపాలి అని తెలియచేయటం జరిగింది..నో జంక్ ఫుడ్ , నో షుగర్ , నో ఆయిల్ ఫుడ్ , నో స్క్రీన్ ఇవి అన్నీ చేయటం వలన పిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రావు తెలియచేశారు,,ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, రమ, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది...

## నారాయణ సేవ పేరుతో... గర్భవతులకు పౌష్టిక ఆహారం.

... జిల్లా సేవాదళ్ సమన్వయకర్త డాక్టర్ విజయ వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం.

**గోరంట్ల ఏప్రిల్ 10 సీమ వార్త:** గోరంట్ల ప్రభుత్వ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నారాయణ సేవ పేరుతో సత్యసాయి భక్తులు గర్భవతులకు పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. సత్య సాయి జిల్లా సేవా సమన్వయకర్త డాక్టర్



విజయ వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల తొమ్మిదవ తేదీ నా చేపడుతున్న అన్నదాన కార్యక్రమాల కొనసాగింపులో భాగంగా శుక్రవారం వందమందికి పైగా గర్భవతులకు పౌష్టికాహార భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త విజయ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే భావంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు భౌతికహర భోజన కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమితి కన్వీనర్ సుబ్బరాయుడు,, నాగరాజు, సునీత, రత్నమ్మ, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## 12న ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్ష

- ప్రిన్సిపాల్ కె.ప్రియాంక

**అమరాపురం ఏప్రిల్ 10 సీమవార్త** : అమరాపురం ఆదర్శ పాఠశాల యందు 12వ తేదీన ఆదివారం 6వ తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె ప్రియాంక తెలిపారు. ఆరవ తరగతి యందు ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు చేరుకోవాలని పరీక్ష సమయం



ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పరీక్ష రాయడానికి అవసరమైన పెన్నులు మరియు ప్యాడ్, హాల్ టికెట్ ను తప్పనిసరిగా తీసుకొని రావాలని ఆమె తెలిపారు

## ఆర్గానిక్ రైతు సోమశేఖర్ కు... ఆర్గానిక్ జిల్లా అధ్యక్ష పదవి.

.... బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఆర్గానిక్ కన్వీనర్ గా... కొంరెడ్డిపల్లి సోముకు ఛాన్స్.

..... నియామక పత్రాన్ని అందజేసిన... రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్.

**గోరంట్ల ఏప్రిల్ 10 సిమ వార్త:** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించిన ఒక ముఖ్యమైన నియామకం శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగింది.



సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా ఆర్గానిక్ కన్వీనర్గా సోమశేఖర్ రెడ్డి ని నియమిస్తూ నియామక పత్రాన్ని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు సామల ప్రకాష్ నాయుడు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రోత్సహించడం, వారిని ఒక వేదికపైకి తీసుకురావడం, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి రైతుకు చేరవేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ చర్యల ద్వారా రైతులను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షిస్తూ పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ కి, కిసాన్ మోర్చా కౌలు రైతుల రాష్ట్ర కో-కన్వీనర్ హనుమంత్ రెడ్డి కి, సురేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐడిఈ బూట్ క్యాంప్ లో పాల్గొన్న ఎస్కేయూ వైస్ ఛాన్సలర్.

- గతం కంటే విద్యార్థులకు అపారమైన అవకాశాలు..
- ఎస్కె యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఎం.వి.ఆర్ జ్యోతి కుమార్



పుట్టపర్తి ఏప్రిల్10 (సీమవార్త బ్యూరో) :- గతం కంటే యువతకు విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఎస్కె యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఎం వి ఆర్ జ్యోతి కుమార్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బూట్ క్యాంప్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశ,విదేశాల్లో కొత్తగా వ్యాపార, పారిశ్రామిక రంగంలో యువత ఎక్కువ శాతం అవకాశాలు చేజిక్కించుకుంటున్నరని, అందులో ముఖ్యంగా విద్యార్థి దశలో కొంతమంది, వ్యాపార రంగంపై లేదా పారిశ్రామిక రంగంపై అపారమైన ప్రతిభ కనబరుస్తున్నారని దీనికి తోడు టెక్నాలజీలో మార్పులు, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ద్వారా ఎన్నో అవకాశాలు చేజిక్కించుకొని ప్రతిభ సాధిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు వ్యాపారం, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బాగా డబ్బులు ఉండి సంపన్న కుటుంబం చెందిన వారే ఉండేవారని కానీ నేడు అలాంటిది లేకున్నా విద్యతోనే ఈ అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారనీ తెలిపారు. దేశ,విదేశాల్లో ఎక్కువ శాతం 30 నుండి 40 సంవత్సరాల యువతీ,యువకులు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అపారమైన ప్రతిభను సాధిస్తున్నారని, మనం చదువుతున్న కళాశాలలో ఎన్నో ప్రయోగాలు, వినూత్న పద్ధతులు, అవకాశాలు కల్పిస్తున్నారని, ఎస్కె యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్, తదితర శిక్షణ కేంద్రాలు కూడా ఉన్నాయని వాటినుంచి మంచి భవిష్యత్తు పొందవచ్చునని తెలిపారు. అనంతరం సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు షార్ట్ ఆప్ టీం సభ్యులు ప్రియాంక, హర్షిత, తనూజ,విమల,ఆర్పు అంజుము, వారు తయారుచేసిన కాన్సెప్ట్ వైస్ ఛాన్సర్లకు వివరించారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ శాతం పండ్లు తోటలు పెంచుకొనే రైతులు ఉన్నారని పండించిన పంటకు సరైన మార్కెట్లు, గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని, కొంత సరుకు అమ్ముకోగా మిగిలింది పారవేస్తున్నారని అందువలన ఇక్కడ పండే మామిడి,బొప్పాయ, తదితర ఫ్రూట్స్ కు సంబంధించిన ఫుడ్ తయారుచేసి దానిని ప్రజలు వినియోగించే విధంగా తయారు చేయాలన్న అంశంపై వారు వైస్ ఛాన్సర్ కు వివరించారు.రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించి ఇక్కడే అవి అమ్ముడుపోయే విధంగా చర్యలు చేపడితే రైతుకు మేలు జరుగుతుందని, యువతకి ఉపాధి దొరుకుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ ఛాన్సర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హేమచంద్ర, ఐక్యుఏసి డైరెక్టర్ నాగరాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ నువ్వు చెత్త పుత్రుడై... పవన్ ను దత్తపుత్రుడు అంటున్నావ్..??

( అనంతపురం డెస్క్ -- సీమవార్త ):

జగన్ గారూ...మీరు పాదయాత్ర పేరుతో జనంలోకి వెళ్ళండి..ప్రజాసమస్యలు తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేసి ప్రజాదరణ పొందండి అని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామరెడ్డి హితవుపలికారు. ఆయన శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు.జగన్ మా అధినేతను దత్తపుత్రుడు అంటే మేము ఆయనను జగన్ తల్లి చెప్పినట్లుగా చెత్తపుత్రుడు అంటామన్నారు. 2019 ఎన్నికలకు ముందు అమరావతికి భూసేకరణ అంశంలో 30 వేలఎకరాలు సరిపోదు 40 వేల ఎకరాలు అవసరమని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది మీరు వాస్తవం కాదా? గతంలో మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చి మూడు ప్రాంతాల్ని ఎటువంటి అభివృద్ధి చేయకుండా ఇప్పుడు కొత్తగా "మావిగన్" అనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలందరూ చట్టసభల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి శాశ్వత రాజధానిగా రూపకల్పన జరిగిందని సంతోషిస్తున్న తరుణంలో మావిగన్ అనే ప్రతిపాదన తీసుకురావడం దురదృష్టకరమన్నారు. పారిశ్రామికవేత్తల్ని బెదిరించి పెట్టుబడులు రాకుండా చేయాలనే దురుద్దేశంతో మీరు ఆడుతున్న ఇది కొత్త దొంగ నాటకమని విమర్శించారు. ఇప్పటికైనా మీ ధోరణిలో మార్పురాకుంటే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుని అమలుచేయడం నాయకుల లక్ష్యమని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంచి నిర్ణయాలతో రాజకీయం చేస్తే ప్రజలు స్వాగతిస్తారని, చెత్తనిర్ణయాలతో ఎవరికి ఎలాంటి ప్రయోజనం ఉండదని లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి హితవుపలికారు.

## తెలంగాణలో ఒంటరి పోరే

హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ ఇక ఒంటరిపోరుకే సిద్ధమవుతుంది. ఎటువంటి పొత్తులకు సిద్ధపడకూడదని నిర్ణయించినట్లు కనపడుతుంది. రానున్న కాలంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్న ప్రచారాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బహిరంగంగానే ఖండించారు. ఆ పొత్తు వల్ల ప్రమాదమే కాని... ప్రయోజనం లేదని తెలంగాణ బీజేపీ నేతలు ఫిక్స్ అయినట్లుంది. మొన్నటి మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రావాలని ఆహ్వానించిన నేతలు తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని ప్రకటించారు. దీని వెనకకూడా అదే కారణమని అంటున్నారు. టీడీపీ, జనసేనలకు ఆంధ్రాపార్టీలుగా ముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీలు పొత్తులో ఉన్నాయి. అయితే తెలంగాణకు వచ్చే సరికి ఆ పొత్తు పనిచేయదు. కూటమి వికటిస్తుంది. సెంటిమెంట్ అంటుకుంటే అసలుకే మోసం వస్తుంది. అందుకే ఏఎన్నికల్లోనూ టీడీపీ, జనసేనలతో నేరుగా పొత్తు పెట్టుకోకూడదని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఇదే అభిప్రాయం కేంద్ర నాయకత్వంలోనూ ఉంది.తెలంగాణలో బీజేపీ ఒంటరిగా ఎదుగుతుంది. ఇప్పటికే గతం కంటే బలంగా తయారయింది. అలాంటి సమయంలో అనవసరపు పొత్తులకు వెళ్లి పార్టీని ప్రజల్లో పలుచన చేయకూడదని భావిస్తున్నారు. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకూ ఇదే సూత్రాన్ని పాటించాలని రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి తెలియజెప్పిందని, అందుకు హైకమాండ్ కూడా అంగీకరించిందంటున్నారు. మరొకవైపు టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు తమకు టర్న్ అయ్యే అవకాశం కూడా లేదని, పొత్తు పెట్టుకుంటే ఆ ఓట్లు పడకపోగా, పడే ఓట్లు కూడా రావన్నది పార్టీ నేతల అంచనాగా ఉంది.

# అడుగంటుతున్న ఎల్లంపల్లి



**మంచిర్యాల :** మంచిర్యాల జిల్లాలో కల్పతరువులా ఉన్న 'శ్రీపాద ఎల్లంపల్లి'లో రోజురోజుకూ నీటి నిల్వలు తగ్గిపోతుండగా, కలవరం మొదలైంది. నీటి సరఫరా ఇలాగే కొనసాగితే నెలన్నరలో ప్రాజెక్టు అడుగంటి పోయి, మంచిర్యాలతో పాటు పెద్దపల్లి, హైదరాబాద్‌కు తాగు నీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదమున్నది. ఈ విషయమై రెండు రోజుల క్రితం 'డేంజర్ బెల్స్' శీర్షికన 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం ప్రచురించగా, సిబ్బంది ఔట్‌ఫ్లోను కాస్త తగ్గించడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

**తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు తప్పవా..!**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మొత్తం కెపాసిటీ 20.1754 టీఎంసీలు(148 మీటర్లు) కాగా, గురువారం నాటికి 10.4707 టీఎంసీల(143.88 మీటర్ల) నీరు ఉన్నది. ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ స్కీమ్‌కు 311 క్యూసెక్కులు, ఎన్టీపీసీకి 121 క్యూసెక్కులు, వేమునూరు పంప్‌హౌస్‌కు 247 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా మిషన్‌భగీరథ స్కీమ్ కింద రామగుండం గ్రిడ్‌కు, మంచిర్యాల గ్రిడ్‌కు కలిపి 80 క్యూసెక్కుల దాకా నీరు అవసరం అవుతున్నది

పంటలు కోత దశలో ఉన్న నేపథ్యంలో గూడెం పంప్‌హౌస్‌కు 290 క్యూసెక్కుల నీరు ఇస్తున్నారు. వీటన్నింటికీ ఇలాగే నీటిని సరఫరా చేస్తే నెలన్నర రోజుల్లోనే ఎల్లంపల్లి అడుగండిపోయి మంచిర్యాలతో పాటు అటు పెద్దపల్లి ముఖ్యంగా హైదరాబాద్‌కు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. ఈ అంశపై 'నమస్తే తెలంగాణ' రెండు రోజులు క్రితం కథనం ప్రచురించిన నేపథ్యంలో ఔట్‌ఫ్లోను కాస్త తగ్గించారు. గురువారం ఎన్టీపీసీకి, నందీ పంప్‌హౌస్‌లకు నీటి సరఫరా చేయలేదని అధికారులు గణాంకాల్లో చూపించారు.

**గూడెంలిఫ్ట్ ఇంకా కొన్ని రోజులు నడిస్తే కష్టమే...**

కడెం ప్రాజెక్ట్ పరిధిలోని చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నుంచి 3 టీఎంసీలు నీళ్లు ఇవ్వాలనేది నిబంధన. దీని కింద దండేపల్లి, లక్సెట్టిపేట, హజీపూర్ మండలాల్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. కాకపోతే ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో 18 టీఎంసీల నీరు ఉంటేనే గూడెం లిఫ్ట్‌ను నడపాలి. కానీ, గత రెండు సంవత్సరాలు ఎండాకాలం ప్రారంభానికి ముందే ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో నీరు 18 టీఎంసీల కంటే దిగువకు చేరుతున్నది. స్థానిక రైతుల డిమాండ్ మేరకు 15 వేల ఎకరాల ఆరుతడి పంటలకు నీరు ఇస్తున్నారు.

ఈ మేరకు ఇప్పటికీ గూడెం లిఫ్ట్ నుంచి నీరు సరఫరా చేస్తున్నారు. గూడెం నుంచి 290 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. మరికొన్ని రోజుల్లో పంటలు కోతకు వచ్చే దశలో ఉన్నాయి. ఇప్పటికీ గూడెంకు ఎల్లంపల్లి నుంచి నీటిని ఇస్తున్నారు. గూడెం లిఫ్ట్‌ను అలాగే నడిపిస్తే తాగునీటికి ఇబ్బందులు తప్పేవనే అంచనాలు వినిపిస్తున్నాయి. గతేడాది, అంతకు ముందు ఏడాది దాదాపు ఇదే పరిస్థితి నెలకొన్నప్పుడు మంచిర్యాలకు తాగునీటి ఇబ్బందుల రాకుండా చర్యలు తీసుకున్నారు. ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నుంచి ప్రత్యేక కాలువలు తీసి పంప్‌హౌస్‌కు నీటి కొరత లేకుండా చూశారు. కానీ, ఈ సారి అలాంటి చర్యలు ఏవీ కనిపించకపోవడం ఆందోళనకరంగా మారింది.

**కాళేశ్వరం ఉంటే ఈ పరిస్థితి ఉండేనా..**

జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 330 గ్రామ పంచాయతీలు, మరో 20 తండాలు, గూడేలకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లోని మిషన్ భగీరథ గ్రిడ్ నుంచే తాగునీరు సరఫరా అవుతున్నది. జిల్లాలో ప్రతి రోజూ 6.75 ఎంఎల్‌డీ నీరు అంటే 0.09 టీఎంసీలు తాగడానికి కావాల్సి ఉంటుంది. మూడేళ్ల క్రితం దాకా ఎల్లంపల్లి ప్రాజెక్టులో పుష్కలమైన నీరు ఉండేది. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టును నింపుకునే అవకాశం ఉండడంతో ఎల్లంపల్లిలోకి నీరు ఎత్తిపోసి సాగు, తాగునీటికి ఎలాంటి ఢోకా లేకుండా వాడుకునే వీలుండేది. కాళేశ్వరంలో ఎత్తిపోస్తే ఎల్లంపల్లి నిండుకుండలా మారిపోయేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సాగునీటి నిర్వహణలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును రిపేర్ చేయకపోవడంతో ఎల్లంపల్లి ఎండాల్సిన దుస్థితి వచ్చింది.

## వెంకన్న సన్నిధిలో... జనం కోసం సునీత మొక్కులు...!!



-మొదటిపేజీ తరువాయి

మరద్యాపూర్వకంగా భేటి అయ్యారు. ఇరువురు పలు అంశాల గురించి చర్చించుకున్నారు. తిరుమల పర్యటన అనంతరం ఆమె శ్రీకాళహస్తికి వెళ్లారు. అక్కడ శ్రీకాళహస్తీశ్వరున్ని, జ్ఞాన ప్రసూనాంబికా దేవి (పార్వతి) అమ్మవారిని, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే సునీతకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తిరుమలలో సౌకర్యాలు, భోజనం చాలా బాగున్నాయని భక్తులు చెబుతున్నారన్నారు.

## రంగుల ఫుడ్ తింటే... రోగాలు మన వెంటే..!!




-మొదటిపేజీ తరువాయి

సంతోష్ , హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలకు ఎక్కువగా కనిపిస్తున్న సమస్యలకు ప్రధాన కారణాలు ఏమిటంటే జంక్ ఫుడ్, ప్యాకెడ్ ఫుడ్, ఎక్కువ షుగర్, ఎక్కువ ఉప్పు మరియు మొబైల్-టీవీ స్క్రీన్ అలవాటు ,జంక్ ఫుడ్ మరియు ప్యాకెడ్ ఫుడ్ ,చిప్స్, కుర్కురే, బిస్కెట్లు, చాక్లెట్స్, కోల్డ్ డ్రింక్స్, ప్యాకెడ్ జ్యూసులు.ఇవి తినడం వల్ల పిల్లలకు వచ్చే

**పిల్లలలో బరువు పెరగడం (ఒబెసిటీ)**

డయాబెటిస్ వచ్చే ప్రమాదం పళ్ళు పాడవడం ,జీర్ణ సమస్యలు

రోగనిరోధక శక్తి తగ్గడం పిల్లలు అలసటగా ఉండడం,ప్యాకెట్ మీద రంగురంగులగా కనిపిస్తాయి కానీ వాటిలో కెమికల్స్, ప్రిజర్వేటివ్స్, ఎక్కువ ఉప్పు, ఎక్కువ చక్కెర ఉంటాయి.ఎక్కువ షుగర్ మరియు ఉప్పు వల్ల కలిగే ప్రమాదం ,చిన్న పిల్లలు ఎక్కువగా భవిష్యత్తులో డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది అలాగే ఎక్కువ ఉప్పు ఉన్న ఫుడ్స్ తింటే రక్తపోటు సమస్యలు కిడ్నీ సమస్యలు అందుకే పిల్లలకు ఇంట్లో చేసిన ఆహారం ఇవ్వడం చాలా మంచిది. కూరగాయలు,పండ్లు , ఆకుకూరలు పిల్లల ఆహారం లో చేర్చాలి..మొబైల్ మరియు టీవీ స్క్రీన్ వల్ల పిల్లలకు వచ్చే సమస్యలు పిల్లల కళ్లకు నష్టం మెదడు అభివృద్ధి మందగించడం మాట్లాడే అలవాటు తగ్గిపోవడం కోపం ఎక్కువ అవడం,అలాగే బిడ్డ మెదడు పైన ప్రభావం ఎక్కువగా ఉంటుంది అని అవగాహన కల్పించారు.అలాగే గోరంట్ల రామసంకరయ్య కాలనీ లో జరిగిన కార్యక్రమంలో కూడా పాల్గొని తల్లులకు అవగాహన కల్పించారు.అక్కడ కిషోర బాలికలు పై విషయాలపై నాటిక రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అంగన్వాడి చిన్నారులు ప్రీ స్కూల్ కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశాలు,తల్లులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర 2047 సాధనే ధ్యేయంగా పనిచేద్దాం

-మొదటిపేజీ తరువాయి



చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు ,ఐసిడిఎస్ , డిఆర్డిఏ ఐకెపి అధికారుల సమన్వయంతో మహిళల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీఎం సూర్యగర్ ప్రాజెక్టు నియోజకవర్గంలో బాగా వెనుకబడిందని వీటిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పుట్టపర్తి పట్టణంలో శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 130 కోట్లతో సమగ్ర త్రాగునీటి పథకానికి సత్వరం టెండర్లు పిలిచి వాటిని సకాలంలో పూర్తిచేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నల్లమాడ ,ఓడి చెరువు కు, ఆమడ గూరు మండలాలకు సుమారు 324 గ్రామాలకు సరఫరా జరిగే సత్యసాయి త్రాగునీటి పథకం ద్వారా గతంలో ప్రజలకు సరిపడే నీరు సరఫరా అయ్యేదని ప్రస్తుతం పైపులైను సక్రమంగా లేకపోవడం వల్ల నీటి సరఫరా పూర్తిగా ఆగిపోయిందని జిల్లా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు . జల జీవన్ మిషన్ ద్వారా ఈ త్రాగునీటి పథకానికి కొత్త పైపులైన్ వేసి నీటి సరఫరాను అందిస్తే ఆ మూడు మండలాలకు శాశ్వత నీటి పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా కొత్తచెరువు పుట్టపర్తి బుక్కపట్నం మూడు మండలాలకు ముదిగుబ్బ పాముదుర్తి బుచ్చయ్య గారి పల్లి మీదుగా పుట్టపర్తికి త్రాగునీటి పైపులైను ద్వారా ఇక్కడ ప్రజలకు నీటి సరఫరా జరుగుతోందని రహదారుల విస్తరణ వల్ల బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి వద్ద పైపులైను తొలగించడం వల్ల ఏడాది నుంచి నీటి సరఫరా ఆగిపోయిందని వీటిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి వల్ల స్వర్ణాంధ్ర సుపరిపాలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

# ప్రజా దర్బార్ లో రోడ్లు, స్మశాన వాటికలు, నీటి సమస్యలపై విజ్ఞప్తులు





**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 10 సీమవార్త :** గ్రామాల్లో సమస్యలపై టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వచ్చిన విద్యార్థులను వారి స్వీకరించారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలు, ధర్మవరం పట్టణానికి చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా ధర్మవరం మండలం మల్కాపురం గ్రామంలో నీటి సమస్యపై గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని.. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. మల్కాపురం గ్రామంలో స్మశాన వాటిక, పంచాయతీ కార్యాలయం నిర్మాణంతో పాటు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న నీటి ట్యాంక్ డ్యామేజ్ అయిందని ఆ స్థానంలో కొత్తది నిర్మించాలని.. ఒక బోర్ వేయించాలన్నారు. వీధి లైట్లు, సీసీ రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. బడన్నపల్లి గ్రామంలో స్మశానవాటిక నిర్మించాలని గ్రామస్థులు అభ్యర్థించారు. వీధిలైట్లు లేక రాత్రి వేళ్లలో విష పురుగులు ప్రజల్ని కరిచే పరిస్థితి వస్తోందన్నారు. పోతుకుంటలో స్మశాన వాటిక మూడున్నర ఎకరాల్లో ఉన్నప్పటికీ అక్కడ ముళ్ల పొదలతో నిండిపోయి ఉందన్నారు. దీనిని శుభ్రం చేయించి కంచె వేయించాలన్నారు. అలాగే కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో కూడా సమస్యలు ఉన్నాయన్నారు. ఇటు ధర్మవరం పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు కావాలంటూ వినతి పత్రాలు అందజేశారు. ఇటు చేనేత కార్మికులు కూడా తమకు పింఛన్ వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై శ్రీరామ్ స్పందిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీడీఓతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆ సమస్యలు పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే కొత్త పింఛన్లు అందిస్తామన్నారు. చేనేతల పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి కూడా వచ్చేలా చూస్తామన్నారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందవద్దని శ్రీరామ్ అన్నారు.తదుపరి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్. ధర్మవరం మండలానికి చెందిన ముగ్గురికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నడిమిగట్టుపల్లికి చెందిన వి.రాహుల్ నాయక్ కి రూ.25.58వేలు, కుణుతూరుకి చెందిన శ్రీజ రెడ్డికి రూ.25.79వేలు, పోతుకుంటకి చెందిన అల్లం వాణికి రూ.30,51వేలు మొత్తం రూ.81.88లక్షల చెక్కులు అందజేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అన్ని ఆసుపత్రుల్లో ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని వారు తెలిపారు.

## మృతి చెందిన డ్రైవర్ కుటుంబానికి అండగా ఉంటామని సోలార్ కంపెనీ ఉద్యోగుల హామీ

సోలార్ కంపెనీ ఉద్యోగుల సహకారంతో మరో రూ.50,000 అందజేత



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 10 సీమవార్త :

శ్రీ సత్య సాయి జిల్లా,ధర్మవరం పట్టణం దుర్గా నగర్‌కు చెందిన గుజ్జల హరి కిషోర్, రామగిరి వద్ద సోలార్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తుండగా, గత మార్చి 31న హార్ట్ అటాక్‌తో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బులోరా ఓనర్ మేడాపురం నారాయణ స్పందించి, అంత్యక్రియల నిమిత్తం హరి కిషోర్ కుటుంబానికి రూ.5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా, సోలార్ కంపెనీ ఉద్యోగుల సహకారంతో మేడాపురం నారాయణ ఆధ్వర్యంలో మరో రూ.50,000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సోలార్ కంపెనీ ఉద్యోగులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కుటుంబానికి ఏ విధమైన కష్టాలు వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. హరి కిషోర్ కుటుంబ సభ్యులు నారాయణకు మరియు సోలార్ కంపెనీ ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనాధలకు కడుపు నింపిన పుట్టినరోజు వేడుక.

....అగాపే ఆశ్రమంలో అన్నదానం.

యాడికి ఏప్రిల్ 10 సీమ వార్త



యాడికి మండలం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో పులివెందల దంతులూరు కృష్ణ పుట్టినరోజును ఆశ్రమంలో ఘనంగా చేశారు. విష్ణువర్ధన్ రెడ్డి, బాలగంగాధర్, మోహన్, భీమారెడ్డి మరియు గంగాధర్, వెంకటేష్ వీరి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకను అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అగాపే ఆశ్రమంలోనికి వీరంతా వచ్చి భారీ ఎత్తులో కేక్ కటింగ్ చేసి, సమృద్ధిగా విందు ఏర్పాటు చేయించి, ఆశ్రమంలో వృద్ధులకు, నిరాశ్రయులకు వారే భోజనాలు వడ్డించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా దంతులూరు కృష్ణ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, అన్నదానం చేసినందుకు వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సహజ ఆహార పదార్థాలతో సంపూర్ణ ఆరోగ్యం

– అంగన్వాడి సూపర్వైజరు విజయకుమారి

ఓబుళదేవరచెరువు (మార్చి11)సీమ వార్త:



సహజ సంప్రదాయ ఆహార పదార్థాలతో పిల్లల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అంగన్వాడి సూపర్వైజరు విజయ కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం జరిగిన 8వ పోషణ పక్వాడ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజరు విజయ కుమారి హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజరు మట్లాడుతూ... ప్యాక్ చేసిన జింక్ ఫుడ్ ఆహార పదార్థాలు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు. జింక్ ఫుడ్ అధికంగా తినడంవల్ల పిల్లల్లో తీవ్ర రక్తపోటు,గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు,అధిక బరువు,మధుమేహం, తదితర వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇంటి లోపల,బయట ఆటలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. తద్వారా పిల్లల్లో శారీరిక దృఢత్వం,ఆరోగ్య కరమైన ఎదుగుదలకు దోహద పడతాయని, పిల్లలకు తప్పనిసరిగా ఆటలు ఆడించాలని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. మండలంలోని మామిళ్ళకుంట్లపల్లి, బాబాసాహెబ్ పల్లి, నల్లగుట్లపల్లి, డబురువారిపల్లి, తిప్పేపల్లి,తదితర అంగన్వాడీ కేంద్రాల్లో 8వ పోషణ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది కళావతి,జయమ్మ, అఖీల, ఆశీర్వాదమ్మ, కృష్ణవేణి, మాధవి, నాగలక్ష్మి, శ్యామల, అలివేళమ్మ,యశోద, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పథకం ద్వారా.... పల్లె పల్లెకు నీరు ఇవ్వండి.

..... ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ ను కోరిన....ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్.





అనంతపురం, ఏప్రిల్ 10 సీమ వార్త.

స్వర్ణాంధ్ర 2047 సాధనే దేయంగా సమిష్టి కృషి చేస్తామని ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు జలజీవన్ మిషన్లో భాగంగా తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన ఆధ్వర్యంలో... పుట్టపర్తిలో క్రికెట్ టోర్నమెంట్.





**పుట్టపర్తి ఏప్రిల్ 10 సీమ వార్త:** పుట్టపర్తి లోని సాయి నగర్ రామ్ లక్ష్మణ్ గ్రౌండ్ నందు ఈరోజు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, జనసేన నాయకులు తొట్ల గంగాధర్, టీడీపీ నాయకులు సామికోటి ఆదినారాయణ, రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అల్లాడి జయరాం, బడిసం మహేష్ పాల్గొనగా ఆర్గనైజర్ గా చింతకాయల సూరి రాయల్ నిర్వహిస్తుండగా సుమారు 50 టీమ్ ల వరకు పాల్గొనబోతున్నాయి. మొదటి మ్యాచ్ పుట్టపర్తి టీం మరియు కోయిలగుట్టపల్లి టీం లమధ్య టాస్ వేసి ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో పాల్గొనబోయే అన్ని జట్లు మరియు యువత ఉత్సాహంగా ప్రశాంతమైన వాతావరణంలో ఆటలో పాల్గొని ఈ టోర్నమెంట్ను విజయవంతం చేయవలసిందిగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుబ్బరాము, ముత్యాల కరుణాకర్, గూడా సోమశేఖర్, హనుమంతు నాయక్, వెంకటేష్ నాయక్, తోట అనిల్ మరియు తదితర జనసేన నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.. అధికారులు స్పందించి తొలగించండి వాహనదారులు ఆవేదన



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 10 సీమవార్త :

పట్టణంలోని కోర్ట్ రోడ్డు వద్ద చాలా ఎత్తుగా స్పీడ్ బ్రేకర్ కొన్ని రోజుల కిందట ఆర్ అండ్ బి విభాగపు అధికారులు వేయడం వలన ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు తెలుపుతున్నారు. కనీసం స్పీడ్ బ్రేకర్ కు తెల్లటి ఛాయతో కూడిన రంగు కూడా వేయకపోవడం వల్ల పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రమాదాలు చోటు చేసుకోవడం, వృద్ధులకు తీవ్ర గాయాలు అవుతున్నాయని తెలుపుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ స్పీడ్ బ్రేకర్ ను ఎత్తుగా ఉండటం గమనించకపోవడం వల్ల ఇద్దరు ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక రాత్రి సమయాలలో కూడా నాలుగు చక్రాల వాహనాలు కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి విభాగపు అధికారులు స్పీడ్ బ్రేకర్ ఎత్తును తగ్గించాలని, లేదా తొలగించాలని వాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి డాక్టర్

టి సుండుపల్లె ఏప్రిల్ 10సీమ వార్త



మండల పరిధిలోని రాయవరం పీహెచ్ సిలో చెరుకువాండ్లపల్లి నందు డాక్టర్ రూబీనా మరియు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వడ దెబ్బ మరియు ఫ్రై డే డ్రై డే పై అవగానా సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ ముందు జాగ్రత్తగా మీకు దాహం వేయక పోయిన తగినంత నీరు తాగాలనియు, ప్రయాణం చేసేటప్పుడు మరియు బయటకు వెళ్ళేటపుడు నీళ్ల బాటిల్ తీసుకొని వెళ్ళాలనియు, వీలయనంత వరకు ఒ ఆర్ ఎస్ ద్రావణం తాగాలి మరియు నిమ్మ రసం, మజ్జిగ, పండ్ల రసాలు తాగాలని, బయటకు వెళ్లే టపుడు వదులు గా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలి. బయట కు వెళ్లే టపుడు గొడుగు లేదా టవల్ తీసుకొని వెళ్ళవలెను. ఎక్కువగా శిశువులు, గర్భవతులు, బయట పని చేసే వాళ్ళు. వడ దెబ్బకు గురి అయ్యేఅవకాశం ఉంది.వడ దెబ్బ తగిలిన వ్యక్తి లో వికారం లేదా వాంతులు తల నొప్పి విపరీతంగా దాహం వేయడం. వేగా వంతంగా శ్వాస మరియు గుండె కొట్టుకోవడం. శరీర ఉష్టనో గ్రత 40 ఉంటుంది.ఈ లక్షణలు ఉన్నవాళ్లను వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకొని వెళ్ళాలి. తరువాత ఉత్తమ వైద్యము హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళాలి. ప్రతి శుక్రవారం ఇంటి లోని పాత్రలు కడిగి అరపెట్టుకొని నీరు పట్టుకోవాలి ఇలా చేయడం వలన దోమలు పెరగవని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఇలా చేస్తే జ్వరాలు వచ్చే అవకాశం ఉండదు అని తెలియజేసారు.ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ ఒ వీర నారాయణ,ఎఎన్ఎం మెహరన్ బీ, అమరావతి హెల్త్ అసిస్టెంట్ గంగాధర,రహంతుల్లా పాల్గొన్నారు.

## బోన్స్ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి ఆర్థిక సహాయం



టి సుండుపల్లి ఏప్రిల్ 10 సీమ వార్త

మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామానికి చెందిన ప్రదీప్ 6వ తరగతి విద్యార్థి తీవ్రమైన బోన్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యుల సూచన మేరకు అతని చికిత్సకు సుమారు రూ.30 లక్షలు అవసరమని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో, పునర్విక తండ్రి విన్నపం మేరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో బిక్కా జీవన్ బృందం ముందుకు వచ్చి రూ.44,512లను సేకరించింది. ఈ మొత్తాన్ని మండల ఎస్సై హుస్సేన్ సమక్షంలో చరణ్ నాయక్, కిరణ్ నాయక్, ఏబీవీపీ నాయకులు యశ్వంత్, విజయ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

## సాగునీటి భద్రతపై అవగాహన.



**పెనుకొండ ఏప్రిల్ 10 సీమ వార్త:** మండలంలోని అడ్డదాకుల పల్లెలో శుక్రవారం మన ఊరు మన నీరు జల ధార నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. త్రాగునీటిని అపరిశుభ్రం చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, ఇరిగేషన్ పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, తదితర లు పాల్గొన్నారు.